క్లుప్తంగా

మున్సిపల్ ఉద్యోగి మృతికి సంతాపం



అశోక్ మృతదేహానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ

సూర్యాపేట : సూర్యాపేట మున్సిపాలిటీలో పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగి కొప్పుల అశోక్ శనివారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందాడు. దీంతో ఆదివారం ఆయన మృతదేహాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, కమిషనర్ బి. శ్రీనివాసు సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభులను ఓదార్చారు. అనంతరం దహన సంస్కారాల నిమిత్తం రూ. 20వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సురేష్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ విధానం రద్దు చేయాలి

భానుపురి : రాష్ట్ర ప్రభుత్వ వివిధ శాఖలలో పని చేస్తున్న ఉద్యోగులను, కార్మికులను క్రమబద్ధీకరించాలని తెలంగాణ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా కన్వీనర్ ఎం.రాంబాబు రాష్ట ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన కాంట్రాక్ట్ ఉద్యోగుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, శ్రామిక మహిళా కన్వీనర్ యాకలక్ష్మి, శేఖర్, సాయికుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

మద్దిరాల : కొత్తగా పట్టాదారు పాసు పుస్తకాలు పొందిన రైతులు, పట్టా ఉండి రైతు బీమాకు దరఖాస్తు చేసుకోని రైతులు వచ్చే నెల 5వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఆదివారం ఒక ప్రకటనలో తెలపారు. రైతులు దరఖాస్తు ఫారంతోపాటు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, నామిని ఆధార్‌కార్డు జీరాక్స్ కాపీలను ఏఈఓలకు అందజేయాలని సూచించారు.

చెరువు తూముకు మరమ్మతు



షట్టర్ బిగిస్తున్న నాయకులు

తిరుమలగిరి : మండల కేంద్రంలోని పెద్ద చెరువుకు చెందిన తూము షట్టర్ చెడిపోయింది. దీంతో ఆదివారం తుంగతుర్తి శాసన సభ్యుడు ఎమ్మెల్యే ఆదేశానుసారం నూతన షట్టర్లను బిగించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్ మాట్లాడారు. త్వరలోనే పెద్ద చెరువుకు రూ.2 కోట్లతో మరమ్మతులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ ఇబ్రహీం, విజయ్, శ్రీనివాస్‌రెడ్డి, సతీష్, ఉప్పలయ్య, మోహన్, రైతులు సోమనర్సయ్య, లింగయ్య, అవిలయ్య, రాజేష్, విష్ణు, రాఖీ, తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాల ఏర్పాటు

మద్దిరాల : చందుపట్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఏలేటి సత్తిరెడ్డి – వెంకటమ్మ విగ్రహాలను ఆదివారం గ్రామంలో ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా వారి కుటుంబీకులు మాట్లాడారు. గ్రామంలో 30ఏళ్లపాటు సర్పంచ్‌గా ఎంతో సేవ చేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సత్తిరెడ్డి – వెంకటమ్మల మనవళ్లు సంజయ్‌రెడ్డి, విజయ్‌రెడ్డి, అజయ్‌రెడ్డి, గ్రామస్తులు వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కస్తూరి శ్రీనివాస్‌రెడ్డి, బెజ్జంకి శ్రీరాంరెడ్డి, ఏలేటి నారాయణరెడ్డి, తీకుల సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

వైద్యాధికారి బదిలీ

అర్వపల్లి : అర్వపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సామాజిక ఆరోగ్య అధికారి చరణ్ నూతనకల్ మండలానికి బదిలీ అయ్యారు. ఈయన ఇక్కడ ఆరేళ్ల నుంచి సీహెచ్‌ఓగా పనిచేస్తున్నారు. కాగా తిరుమలగిరి మండలంలో సామాజిక ఆరోగ్య అధికారిగా పనిచేస్తున్న బిచ్చునాయక్ ఇక్కడికి సీహెచ్‌ఓగా నియమితులయ్యారు.

సభకు తరలిన ఆటో డ్రైవర్లు

నూతనకల్ : ఖమ్మం జిల్లా ఇల్లందులో నిర్వహిస్తున్న తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ ఫెడరేషన్ రాష్ట్ర ఐదో మహాసభలకు మండల కేంద్రం నుంచి ఆదివారం పలువురు ఆటో డ్రైవర్లు తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో పులుసు రవి, తునికి వినయ్, ఏర్పుల సురేష్, గునగంటి సతీష్, పులుసు మధు, తొట్ల రమేష్, కూసు నాగరాజు, అశోక్ తదితరులు ఉన్నారు.



ఇల్లందు తరలివెళ్తున్న ఆటో డ్రైవర్లు

అడుగుకో గుంత.. వానొస్తే చింత

- అధ్వానంగా మారిన లోయపల్లి –తాళ్లసింగారం రహదారి
- మట్టిరోడ్డు కావడంతో ఏళ్ల తరబడి ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- బీటీగా మార్చాలని వేడుకోలు



బురదమడుగులా లోయపల్లి-తాళ్లసింగారం దారి



బురదలోనుంచే రాకపోకలు సాగిస్తున్న ప్రజలు

అర్వపల్లి : తుంగతుర్తి నియోజకవర్గంలోని తుంగతుర్తి, నూతనకల్, జాజిరెడ్డిగూడెం మండలాల ప్రజలు నిత్యం రాకపోకలు సాగించే లోయపల్లి – తాళ్లసింగారం రహదారి వర్షాలకు గుంతలు ఏర్పడి నీళ్లు నిలిచి బురదమడుగులా మారింది. అలాగే దారికి ఇరువైపులా కంపచెట్లు, ముళ్లపొదలు పెరిగి అల్లుకుపోయాయి. దీంతో ఆయా గ్రామాల ప్రజలతోపాటు రైతులు రాకపోకలు సాగించడానికి పడరాని పాట్లు పడుతున్నారు.

అడుగుతీసి అడుగు వేయలేని పరిస్థితి..

అధ్వానంగా మారిన లోయపల్లి – తాళ్లసింగారం దారిలో తాళ్లసింగారం, కోడూరు, లోయపల్లి, సంగెం, సోమ్లాతండా, వెంకేపల్లితోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. అయితే ఈ దారి మట్టిరోడ్డు కావడంతో వర్షాలకు గుంతలు ఏర్పడి వాటిలో నీరు నిలుస్తోంది. అంతేకాకుండా వర్షాలకు చెరువులు నిండి అలుగు ఈ రోడ్డుపై నుంచే ప్రవహిస్తుంది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ దారిని బీటీరోడ్డుగా మార్చాలని ప్రజలు కొన్నేళ్లుగా ప్రజాప్రతినిధులు, అధికారులకు మొరపెట్టుకుంటున్నారు. అయితే ప్రయోజనం లేకుండా పోయింది. ఇప్పటికైనా రోడ్డును బీటీగా మార్చాలని ఆయా గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

బురదమడుగులో నుంచే వెళ్తున్నాం



లోయపల్లి – తాళ్లసింగారం దారి ఇంతవరకు కనీస మరమ్మతులకు నోచుకోలేదు. వర్షాలు పడుతుండటంతో ప్రస్తుతం దారంతా బురదమడుగులా మారింది. ఈ బురదమడుగులో నుంచే వెళ్తున్నాం. ఇప్పటికైనా ఈ రోడ్డును బాగుచేయించాలి.

\- రాజబోయిన అనసూర్య, కూలీ

ఎవరూ పట్టించుకోవడంలేదు



మా ఊరి నుంచి తాళ్లసింగారం వెళ్లే రోడ్డు మట్టి రోడ్డు కావడంతో ఇబ్బందులు పడుతున్నాం. ఈ దారిలో ప్రతిరోజు చుట్టుపక్కల మండలాల ప్రజలు, రైతులు వెళ్తుంటారు. ఇప్పటికై నా ఈ దారిలో తారు రోడ్డు వేయించాలి.

\- మంచాల రాజయ్య, లోయపల్లి

భవన నిర్మాణ కార్మికులు లేబర్ కార్డులు పొందాలి

భానుపురి : పట్టణంలోని ప్రతి భవన నిర్మాణ కార్మికుడు ప్రభుత్వం అందజేసే లేబర్ కార్డు తీసుకోవాలని డివిజన్ తాపీ పనివారల సంఘం సూర్యాపేట అధ్యక్షుడు వల్దాస్ శ్రీను (రెబల్)అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆ సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులు లేబర్ కార్డుతోపాటు సంఘం ఐడీ కార్డులు తీసుకున్నట్లయితే ఏ ప్రమాదం జరిగినా ప్రభుత్వంతోపాటు సంఘం కూడా ఆదుకునే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు గుత్తి నగేష్, ప్రధాన కార్యదర్శి కోట శ్రవణ్, ఉపాధ్యక్షుడు ఇరుగు దిండ్ల అంజయ్య, సహాయ కార్యదర్శి కుంచం రవి, కోశాధికారి పోలగాని భిక్షం గౌడ్, ఆర్గనైజర్ వంగూరి డానియల్, నామ సైదులు, గోనె నాగయ్య, మల్లెల నర్సిరెడ్డి, మామిడి గౌరయ్య, జానీ పాషా, పడిదల శ్రీను, వుబ్బపెల్లి నరసింహ, శ్రీనివాస్ రెడ్డి, కొండయ్య, వెంకటరెడ్డి, రవికుమార్, శ్రీను పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



బాపన్‌బావి తండాలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి మాట్లాడుతున్న జ్ఞానసుందర్

తుంగతుర్తి : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీని అమలు చేయడం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞానసుందర్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బాపన్‌బావితండాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేసిస్తుండటం దేశ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేస్తుందని తెలి పారు. రైతు భరోసాపై కూడా అసెంబ్లీలో చర్చించి రైతులకు నిధులు విడుదల చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగిరేకుల వెంకన్న, మాజీ సర్పంచ్ ప్రమీల, తిరుమలేష్, వెలుగు వీరన్న, వెంకటనారాయణ, చంద్రకళ, సునీత, అంజమ్మ, ఎల్లమ్మ, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికే మార్నింగ్ వాక్



కొత్త బస్టాండ్ వద్ద డ్రెయినేజీని పరిశీలిస్తున్న మాజీ మంత్రి దామోదర్ రెడ్డి, తదితరులు



స్థానికులతో మాట్లాడుతున్న దామోదర్‌రెడ్డి

భానుపురి : ప్రజా సమస్యల పరిష్కారం కోసమే సూర్యాపేట పట్టణంలో మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. ఆదివారం మార్నింగ్ వాక్‌లో భాగంగా సూర్యాపేట పట్టణంలోని 44వ వార్డులో ఐదు లక్షల వ్యయంతో నిర్మించిన డ్రెయినేజీని పరిశీలించి స్థానికులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట కాంగ్రెస్ నాయకుడు కొప్పుల వేణారెడ్డి, పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ, నాయకులు బైరు శైలేందర్, కుంభం రాజేందర్, అనంతుల యాదగిరి, శబరి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు, స్థానికులు పాల్గొన్నారు.

వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు



సూర్యాపేటలోని సాయిబాబా ఆలయం వద్ద అన్నదానంలో పాల్గొన్న దామోదర్ రెడ్డి

సూర్యాపేట : గురు పౌర్ణమి వేడుకలను ఆదివారం సూర్యాపేటలో ఘనంగా నిర్వహించారు. జమ్మిగడ్డలోని శ్రీ దత్త సాయి మందిరంలో తెల్లవారుజాము నుంచే భక్తులు సాయినాథుడిని దర్శించుకున్నారు. అలాగే 18వ వార్డులోని ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి హాజరై పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు రవీందర్ బాబు, విజయలక్ష్మి, రామారావు, మాధవి, లత, సునీత, నరేందర్, ప్రమీల, మాలోత్ కమల, చంద్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : గురు పౌర్ణమిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు కిరణ్‌శర్మ ఆలయంలో హోమం జరిపించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

అర్వపల్లి : గురుపౌర్ణమి వేడుకలను ఆదివారం అర్వపల్లిలోని శ్రీయోగా షిరిడీ సాయిబాబా మందిరంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం బాబా వారి కాకడహారతి, మంగళతోరణం, పంచామృత, విశేష ద్రవ్యంలతో అభిషేకం తదితర కార్యక్రమాలను చేపట్టారు. తీర్థప్రసాదాల స్వీకరణ అనంతరం గురుపూజ, విశేషపూజ జరిపారు. మధ్యాహ్నం మధ్యాహ్నహారతి నిర్వహించారు. అనంతరం భక్తులకు కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సాయిమందిరం వ్యవస్థాపకుడు, చైర్మన్ కడియం రామచంద్రయ్య, గుంటూరు జిల్లా గనుల శాఖ అధికారి, ఆలయ ఉపాధ్యక్షుడు తాళ్లూరి కిశోర్‌బాబు, అర్చకుడు నెల్లుట్ల వెంకటశర్మ, బీజేపీ జిల్లా నాయకుడు కూర శంకర్, కొత్త సంతోష్‌రెడ్డి, శ్రీనివాస్, నగేష్, సంతోష, శైలజ, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : గురుపౌర్ణమిని పురస్కరించుకొని దేవునిగుట్ట తండాలోని సాయిబాబా ఆలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగడహారతి, గణపతిపూజ, పుణ్యాహావాచకం, పంచగవ్య ప్రాశనం, మధ్యాహ్న హారతి, దూప్‌హారతి, షేజ్ హారతి, హోమం తదితర కార్యక్రమాలను జరిపారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పూజారి లక్ష్మణచారి, ఆలయ ధర్మకర్త బాలాజీ, ఎస్ఐ ఏడుకొండలు, యాదగిరి, ఎస్వై చారి, గాజుల మహేందర్, కోదాటి విక్రం, గిరి, మధు, భక్తులు పాల్గొన్నారు.

నాగారం : మండలంలోని ఆయా గ్రామాల్లో గురు పౌర్ణమి వేడుకలను ప్రజలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వర్ధమానుకోటలోని ఏకాంబేశ్వరస్వామి ఆలయం, ఫణిగిరిలోని రామాలయం, వివిధ గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల్లో పంచామృతాభిషేకం, సహస్రనామార్చాన, అన్నపూజ, మంగళహారతి, బిల్వార్చన తదితర కార్యక్రమాలు జరిపారు. అనంతరం తీర్థప్రసాదల వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కాశీ వెంకటేశ్వర్లు, కూరేశం సంతోష్‌శర్మ, భక్తులు పాల్గొన్నారు.



సూర్యాపేటలోని సాయిబాబా ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు



తుంగతుర్తి : దేవునిగుట్టతండాలోని సాయిబాబా ఆలయంలో అన్నదానం చేస్తున్న భక్తులు



సూర్యాపేటలోని 18వ వార్డులో పల్లకీ సేవలో పాల్గొన్న దామోదర్ రెడ్డి



సూర్యాపేట : గురుపౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న భక్తులు



సూర్యాపేటలోని సాయిబాబా ఆలయంలో కృష్ణుడి విగ్రహం వద్ద పూజలు చేస్తున్న భక్తులు



తిరుమలగిరిలో సాయిబాబా ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



అర్వపల్లిలోని సాయిబాబా మందిరంలో పూజలు చేస్తున్న ఆలయ కమిటీ నిర్వాహకులు, భక్తులు

హామీలను పారదర్శకంగా అమలుచేయాలి

భానుపురి : దేశంలో, రాష్ట్రంలో ఏర్పడ్డ కొత్త ప్రభుత్వాలు ఎన్నికల హామీలను పారదర్శకంగా నిజమైన పేదలకు అందించాలని సీపీఐ రాష్ట కార్యవర్గ సభ్యుడు బొమ్మగాని ప్రభాకర్ అన్నారు. ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ.. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి కార్పొరేట్ శక్తుల కొమ్ముకాస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రజావ్యతిరేక విధానాలను మానుకొని, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను, రాష్ట విభజన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట ప్రభుత్వం కూడా తక్షణమే అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, సృజన, అనంతుల మల్లేశ్వరి, సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, సీపీఐ నాయకులు బొమ్మగాని శ్రీనివాస్, నిమ్మల ప్రభాకర్, దీకొండ శీను, గుగులోతు రాజారామ్, నేలపట్ల చిన్న సైదులు, ఎడెల్లి శ్రీకాంత్, బూర సైదులు, పెంద్ర కృష్ణ, తాళ్ల సైదులు, పున్నం రమేష్, నాగరాజు, వాడపల్లి గోపి, సారెడ్డి వెంకట్ రెడ్డి, కొత్వాల్ సురేందర్, హరి, శేఖర్, కప్పల రాము తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుద్ధ్య పనుల పరిశీలన



దూపహాడ్‌లో పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ వెంకటేశ్వరరావు

పెన్‌పహాడ్ : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంతోపాటు పెన్‌పహాడ్ మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వర్షాకాలంలో దోమలు వ్యాప్తి చెంది అనేక రోగాలకు కారణమవుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామాల్లో సంబంధిత అధికారులు పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, సీజనల్ వ్యాధులను అరికట్టాలని అన్నారు. అనంతరం మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని, వసతి గృహ పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు వేడిగా ఉన్న పదార్థాలనే అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శివ, పంచాయతీ సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



గురువులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని ఓ హోటల్‌లో సరస్వతి విద్యాలయ ఉన్నత పాఠశాల 2001 –02 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు పలకరించుకొని పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అనంతరం తమకు విద్యాబోధన చేసిన ఆనాటి గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురువులు బ్రహ్మయ్య గురూజీ, మధుసూదన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, లచ్చిరెడ్డి పాల్గొన్నారు.

మూడు రోజులుగా ఆగని ముసురు



అర్వపల్లి శివారులోని కొత్తకుంటకు చేరిన నీరు



అర్వపల్లిలో హైవేపై నిలిచిన నీరు

అర్వపల్లి : మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా వస్తున్న ముసురుతో గ్రామాల్లో జనజీవనం స్తంభించిపోతుంది. పంటలకు కొంతమేర మేలు జరిగినా చెరువులు, కుంటల్లోకి ఇంకా తగినంత నీరు చేరడం లేదు. పలు గ్రామాల్లో పాత ఇళ్లు, గుడిసెలు వర్షానికి కురిసి ఇళ్లలోని సామగ్రి తడిసిపోతుంది. అర్వపల్లిలోని వివిధ కార్యాలయాలు, పాఠశాలలు వర్షానికి ఆదివారం జలమయమయ్యాయి.

తిరుమలగిరిలో రెండు రోజులుగా..

తిరుమలగిరి : తిరుమలగిరిలో రెండు రోజులుగా ముసురు కురుస్తోంది. దీంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో దారులన్ని చిత్తడిగా మారాయి. కొన్ని గ్రామాల్లో డ్రెయినేజీలు సరిగా లేక పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

'మహాలక్ష్మి పథకంతో చిరువ్యాపారులకు నష్టం'

అర్వపల్లి : మహాలక్ష్మి పథకం పేరుతో ఉచిత బస్సు ప్రయాణం మూలంగా చిరు వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారని పూలే అంబేద్కర్ ఆశయ పోరాటసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఈదురు వీర పాపయ్య చెప్పారు. అర్వపల్లిలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ఉచిత బస్సు సౌకర్యం మొదలైనప్పటి నుంచి చిన్నవస్తువు అవసరమైనా ప్రజలు పట్టణాలకు వెళ్తుండటంతో చిరువ్యాపారులు తమ వ్యాపా రం జరగక ఇబ్బందుల పాలవుతున్నారని తెలి పారు. గ్రామాల్లో ఎలాంటి వ్యాపారాలు జరగక జీవనోపాధి కరువవుతుందని చెప్పారు. ఈ మహాలక్ష్మి పథకాన్ని వెంటనే నిలిపివేసి చిరువ్యాపారులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి



భిక్షం(ఫైల్)

మద్దిరాల : మండల పరిధిలోని గోరెంట్ల గ్రామానికి చెందిన కొమ్ము భిక్షం గతంలో హైదరాబాద్‌లోని తుక్కుగూడలో జరిగిన సోనియా గాంధీ భారీ బహిరంగ సభకు హాజరై తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డారు. దీంతో అతడు కొన్ని రోజులుగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు. ఈ సందర్భంగా అతడి మృతదేహానికి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న మృతుడి స్నేహితులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1988–89 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన మోత్కూరి శివప్రసాద్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో ఆ బ్యాచ్‌కు చెందిన పలువురు ఆదివారం అర్వపల్లిలో మృతుడి కుటుంబీకులను పరామర్శించారు. మృతుడి సతీమణి మోత్కూరి ప్రణతికి రూ. 27,100 ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో యోగాచార్య డాక్టర్ పగిళ్ల సైదులు, ధర్మారపు వెంకన్న, దారం నాగరాజు, దాసరి సోమయ్య, పెద్ది శ్రీనివాస్, దడిపల్లి వెంకట్, మీలా శ్రీనివాస్, ఏలె వెంకటేశ్వర్లు, మోత్కూరి హరిబాబు, రామసాని వీరయ్య, కుంకుడుపాల రవీందర్, అర్చకులు మోత్కూరి రాజుశర్మ, వెంకన్నశర్మ పాల్గొన్నారు.

లక్ష్మీనర్సు మృతి తీరని లోటు



నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నూతనకల్ : నూతనకల్ మండల పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మడ్డి లక్ష్మీనర్సు మృతి పార్టీకి తీరని లోటని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం అతడి మృతదేహంపై పార్టీ కండువా కప్పి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, ఉప్పుల పాపయ్య, గోరుగంటి మోహన్‌రావు, కట్టా మల్లారెడ్డి, గోరుగంటి రాంకిషన్‌రావు, వీరబోయిన లింగయ్య, పలువురు నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

కోదాడరూరల్ : ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నూతన కమిటీని కోదాడ పట్టణంలోని లాల్‌బంగ్లాలో జరిగిన 7వ మహాసభలో శనివారం రాత్రి ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు జి.ఝాన్సీ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షురాలిగా మేకల రాజేశ్వరి, ఉపాధ్యక్షులుగా బయ్య జయలక్ష్మి, అల్లుబెల్లి వాణిశ్రీ, ప్రధాన కార్యదర్శిగా కంచర్ల నర్సమ్మ, సహాయ కార్యదర్శులుగా పులుసు సుజాత, రామలింగమ్మ, కోశాధికారిగా గంటా కావ్యలతోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆర్.సీత తదితరులు పాల్గొన్నారు.